ప్రజాశక్తి
బుధవారం 19 మార్చి 2025 5 అనంతపురం

సోలార్ బేస్డ్ సిసి.కెమెరాలను అందిస్తున్న మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రతినిధులు

సిసి కెమెరాలతో నేరాల నియంత్రణ : ఎస్పీ

ప్రజాశక్తి-ఆత్మకూరు

నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర ప్రముఖంగా ఉంటుందని ఎస్పీ పి.జగదీష్ తెలియజేశారు. ఆత్మకూరు సర్కిల్‌కు రూ.33 లక్షల విలువజేసే 300 అత్యాధునాతన సోలార్ బేస్డ్ సిసి.కెమెరాలను మొబిస్ కంపెనీ అందజేసింది. ఆత్మకూరు పోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం ఉదయం మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యాంగ్ ఇయాంగ్ డియెక్ సూచనలతో ఆ కంపెనీ హెచ్ఆర్‌జిఎ కోఆర్డినేటర్ హు మిన్ హో, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పిఎన్.శ్రీనివాస్, సిఎస్ఆర్ ఇన్‌ఛార్జి సింధుజలు వీటిని ఎస్పీ జగదీష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆత్మకూరు, ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి వీటిని ఉపయోగిస్తామన్నారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతిభద్రతల పరిరక్షణల కోసం ప్రతి ప్రాంతంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. హుండాయ్ మొబిస్ కంపెనీ ముందుకొచ్చి జిల్లాలో 10 శాతం సిసి కెమెరాలను ఇవ్వడం అభినందనీయం అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటులో చొరవ చూపిన అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశులు, ఇటుకలపల్లి సిఐ హేమంత్ కుమార్‌లను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు లీజు మొత్తం... నెలకు రూ.30 వేలు ఇవ్వాలి

- భూములకు ప్రభుత్వం భద్రత కల్పించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- జెన్‌కో సోలార్ పార్క్ పరిశీలన

ప్రజాశక్తి-అనతంపురం ప్రతినిధి
తాడిపత్రి రూరల్

సోలార్ పార్కులకు లీజుకిచ్చే భూములకు ఏడాదికి రూ.30 వేలు కాకుండా నెలకు రూ.30 వేలు లీజు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. దీంతో పాటు రైతుల భూములకు ప్రభుత్వమే భద్రత కల్పించాలని కోరారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం నాడు ఆయన అనంతపురం జిల్లాకు విచ్చేశారు. తాడిపత్రిలో పట్టణ సమీపంలోని తలారిచెరువు గ్రామం వద్ద ఏర్పాటైన సోలార్ పార్కును పరిశీలించారు. ఎపి జెన్‌కో 400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. ప్లాంట్ నిర్వహణ చేపడుతున్న విక్రమ్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. అనంతరం జెన్‌కో ఇంజినీర్లతో మాట్లాడారు. విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్న తీరు... తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2019లో ఈ ప్రాజెక్టు ఇక్కడ ప్రారంభమైనట్లు జెన్‌కో అధికారులు తెలిపారు. అప్పటి నుంచి సోలార్ విద్యుత్ ఉత్పాదన జరుగుతోందని చెప్పారు. అనంతరం ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సమయంలో ప్యానళ్లపైనున్న దుమ్ము గురించి అడిగి తెలుసుకున్నారు. పక్కకున్న అదానీ సిమెంటు పరిశ్రమ నుంచి వస్తున్న దుమ్ము ప్యానళ్లపై పేరుకుపోయి ఉత్పాదనకు ఇబ్బంది కలుగుతోందని అక్కడి ఇంజినీర్లు తెలిపారు. ఈ మేరకు ఉత్పాదన సామర్థ్యంపైనా ప్రభావం పడిందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు, అలాగే సిమెంటు పరిశ్రమకు సంబంధించిన అదానీ సంస్థ ప్రతినిధుల దృష్టికి కూడా తీసుకెళ్లామని చెప్పారు. దుమ్ము నివారణకు చర్యలు తీసుకుంటామని వారు చెబుతున్నారని వివరించారు. అనంతరం ఆయన అదానీ సిమెంటు పరిశ్రమ వద్దకు సిపిఎం బృందం వెళ్లి కాలుష్యం పరిస్థితిని పరిశీలించారు.

లీజు అంశంలో కనిపించని సహేతుకత

విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న భూముల లీజు విషయంలో సహేతుకత పాటించడం లేదని వి.శ్రీనివాసరావు విమర్శించారు. తాడిపత్రి మండలం తలారి చెరువు వద్ద ఏర్పాటైన జెన్‌కో సోలార్ పార్కులో

ప్లాంట్ నిర్వహణ ప్రతినిధులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

అత్యధికం ప్రభుత్వ భూమి ఉండడం వల్ల ఎలాంటి సమస్యా లేదన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ఇస్తున్న వాటిలో ప్రయివేటు భూములు అధికంగా ఉంటున్నాయన్నారు. ఈ భూముల లీజు విషయంలో సహేతుకత లేదన్నారు. నెలలకు ఒక్క ఎకరం భూమిలో ఏర్పాటు చేసే సోలార్ ప్యానళ్ల ద్వారా నాలుగైదు లక్షల ఆదాయం కంపెనీలకు వస్తోందన్నారు. కంపెనీలు రైతులకు ఏడాదికి రూ.30 వేలు మాత్రమే ఇస్తామని చెబుతున్నారన్నారు. ఈ భూములకు

సోలార్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్యానల్‌ను పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రభుత్వపరంగా ఎటువంటి భద్రతా లేదని చెప్పారు. లీజుకు తీసుకున్న భూములను బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణం చెల్లించకపోతే రైతు నష్టపోయే పరిస్థితి ఉందని చెప్పారు. రైతు భూమికి ప్రభుత్వం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

అదానీ సిమెంట్ పరిశ్రమతో నష్టం

అదానీ సిమెంట్ పరిశ్రమ వల్ల తలారి చెరువు వద్ద దుమ్ముతో జెఎన్‌కు నష్టం జరుగుతోందని శ్రీనివాసరావు చెప్పారు. తక్షణం కాలుష్య నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలుష్య నియంత్రణా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, వి.రామిరెడ్డి, నాగేంద్రకుమార్, జిల్లా నాయకులు జగన్, రాజారామిరెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ 28న కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన : నల్లప్ప

ట్రూఅప్ ఛార్జీల పేరుతూ ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప తెలిపారు. మంగళవారం నాడు ఆయన తాడిపత్రికి వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీలను పెంచలేదని అసెంబ్లీలో చెబుతూనే గత ప్రభుత్వం సవరించిన పాత విధానాన్ని అమలు చేస్తూ ప్రజలపై భారం వేస్తున్నారని చెప్పారు. దీనిని నిరసిస్తూ 28న కలెక్టరేట్ వద్ద ఆందోళన చేయనున్నట్లు తెలియజేశారు.

కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా
ఒకరి మృతి.. ముగ్గురికి గాయాలు

తాడిపత్రి రూరల్ : కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా పడిన ఘటన తాడిపత్రి మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌కు చెందిన కూలీలు నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం పేరుసోమల గ్రామానికి పచ్చి మిరపకాయలు కోయడం కోసం ఆటోలో వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా ఆటో ముందు టైర్ పంచర్ కావడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న రసూల్‌బీతో పాటు మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రసూల్‌బీ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రసూల్‌బీ మరణించింది. మిగిలిన వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు తాడిపత్రి రూరల్ అప్‌గ్రేడ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

క్షతగాత్రులకు పరామర్శ

అనంతపురం కలెక్టరేట్ : ఆటో ప్రమాదంలో గాయపడిన మహిళా కూలీలను సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ తదితరులు మంగళవారం రాత్రి సర్వజన ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రమాదం వివరాలను బాధితులతో అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలన్నారు. ప్రమాదంలో మరణించిన రసూల్‌బి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక కూలీలు ఇతర ప్రాంతాలకు వెళ్తూ ఇలా ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో అన్ని గ్రామాల్లోనూ విరివిగా ఉపాధి పనులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ పాల్గొన్నారు.

'మీ మాట ముఖ్యం'

వినూత్న కార్యక్రమానికి తాడిపత్రి ఎఎస్‌పి రోహిత్‌కుమార్ శ్రీకారం

ప్రజాశక్తి-తాడిపత్రి

మాట్లాడుతూ రోహిత్‌కుమార్ చౌదరి

తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో సమస్యలు పరిష్కరించేందుకు ఎఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. 'మీ మాట ముఖ్యం' పేరుతో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఎఎస్‌పి రోహిత్‌కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో సమస్యలు పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు బాక్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 21, 22వ తేదీల్లో యాడికి పోలీస్‌స్టేషన్, 24, 25వ తేదీల్లో పెద్దపప్పూరు, 28, 29వ తేదీల్లో తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్, ఏప్రిల్ 2, 3వ తేదీల్లో పట్టణ పోలీస్‌స్టేషన్లలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో ఐపిఎస్ రాహుల్ కుమార్‌చౌదరి అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. బాధితులు ఎవరైనా నేరుగా వచ్చి సమస్యలు తెలుపుకోవచ్చున్నారు. అసాంఘిక కార్యకలాపాలు, పాత ఫిర్యాదుల్లో న్యాయం పొందని వారు కూడా ఫిర్యాదులు ఇవ్వచ్చున్నారు.

హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులతో నష్టం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులు వెంటనే రద్దు చేసి కాలువను వెడల్పు చేయాలని జలసాధన సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, న్యాయవాది రామ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జలసాధన సమితి ఆధ్వర్యంలో పప్పూరు రామాచార్యులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హంద్రీనీవా కాలువ వెడల్పు తదితర డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్టు కాలువకు సంబంధించి మాల్యాల నుంచి జీడిపల్లి వరకు 3850 క్యూసెక్కుల సామర్థ్యం మేర కాలువ వెడల్పు చేయటానికి జీడిపల్లి నుంచి 400 కిలోమీటర్ల వరకు కాలువ లైనింగ్ చేయటానికి ఎన్‌డిఏ చంద్రబాబు ప్రభుత్వం 03.12.2024 తేదీన 404-405 జిఓలు విడుదల చేశారన్నారు. ఈ జిఓలను అమలు చేస్తే హంద్రీనీవా ప్రాజెక్టు నిర్దేశించిన ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా ఉన్నందున ఈ జీవోలను రద్దు చేసి, కాలువ వెడల్పు చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాల్లో వ్యవసాయాన్ని బతికించడం కోసం కరువులు వలసలు రైతుల ఆత్మహత్యల నుంచి కాపాడుకోవడం కోసం, నీళ్ల కోసం పార్టీలకతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒపిడిఆర్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ రజాక్, ఉపేంద్ర కుమార్, జలసాధన సమితి నాయకులు జిసి.ప్రకాష్, జయమ్మ, పట్టణ పేదల సంఘం వీర నారప్ప, రైతు కూలీ సంఘం నాగరాజు, కిష్ట, ఐఎఫ్‌టియు ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

జలసాధన సమితి ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల

నిరసన తెలుపుతున్న జలసాధన సమితి నాయకులు

'ఉపాధి' కల్పనపై నిర్లక్ష్యం తగదు

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉపాధి హామీ చట్టంలో పని చేస్తున్న కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టి.రామాంజినేయులు, సిఐటియు రాప్తాడు మండల నాయకుడు పోతులయ్య డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం కందుకూరు గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరు గ్రామంలో 10 వారాల నుంచి ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఇంత వరకు ఒక్క రూపాయి కూడా బిల్లులు రాలేదన్నారు. బిల్లులు ఇవ్వకుంటే వాళ్ల కుటుంబ జీవన సాగటం కష్టంగా ఉందన్నారు. 15 రోజుల్లోగా బిల్లులు చెల్లించకపోతే పరిహారం ఇవ్వాలని చట్టం చెబుతోందన్నారు. అయితే అధికార యంత్రాంగం పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు, గడ్డపారలు, గంపలు, తాగునీరు, రవాణా ఛార్జీలు, గడ్డపార పదును చేసేందుకు రూ.100, గంపలకు రూ.10 ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎండాకాలం నేలలు గట్టిగా ఉండటం వల్ల ప్రభుత్వం చెప్పిన

కూలీల సమస్యలు తెలుసుకుంటున్న సిఐటియు, రైతుసంఘం నాయకులు

ప్రకారం కూలి పడటంలేదని, కూలీలకు అనుకూలమైన పనులు కల్పించి రోజు కూలి రూ.400 ఇవ్వాలన్నారు. ఉగాది పండగకు ఉపాధి కూలీలు పస్తులు పడకుండా వెంటనే బిల్లులు ఇవ్వాలని టెక్నికల్ అసిస్టెంట్ రవి నిలదీశారు. ఫలితం లేదని మహిళా కూలీలు వాపోయారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు అజయ్, రామలింగయ్య, లక్ష్మీదేవి, నిర్మల, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు మెరుగుపరచాలి

'సందర్భం సమాలోచన'లో వక్తలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో ప్రభుత్వ రంగంలో నడుస్తున్న సర్వజనాసుపత్రి, సూపర్‌స్పెషాలిటీ, క్యాన్సర్ ఆసుపత్రి, అర్బన్ హెల్త్ సెంటర్‌ల సేవలు మెరుగుపరిచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు సమస్యలు సవాళ్లు అనే అంశంపై మంగళవారం పెన్షనర్స్ భవన్‌లో సదస్సు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు మానవతా తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, మానవ హక్కుల వేదిక చంద్రశేఖర్, ప్రజా ఆరోగ్య వేదిక డాక్టర్ వీరభద్రయ్య, డాక్టర్ ప్రసూన, ఏజి.రాజమోహన్, ఎంఎన్‌టి.రాజు, సామాజిక కార్యకర్త చలపతి, సలీం మాలిక్, పెన్షనర్స్ సంఘం జయరామప్ప తదితరులు హాజరై మాట్లాడారు. 700 పడకల ఆసుపత్రి తగ్గట్టుగా వైద్యులు, సిబ్బంది సర్వజనాసుప్రతిలో ఉండాలన్నారు. కానీ 500 పడకల ఆసుపత్రికి ఉండాల్సిన సిబ్బంది కూడా లేదన్నారు. దీంతో పేదలకు నాణ్యమైన వైద్యం అందడం లేదన్నారు. ఉన్న సిబ్బందిపైనా పని ఒత్తిడి పెరుగుతోందన్నారు. క్యాన్సర్ ఆసుపత్రి సేవలు పూర్తి స్థాయిలో అందడం లేదన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డిపార్ట్‌మెంట్‌లో ఖాళీలు ఉన్నాయన్నారు. వ్యాధి నిర్ధారణ యంత్రాలు సరిగా పని చేయడం లేదన్నారు. జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు హాజరవుతున్నా సమస్యలపై చర్చ

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

నామమాత్రంగానే ఉంటోందన్నారు. ప్రభుత్వాలు కావాలనే కార్పొరేట్, ప్రయివేట్ రంగాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ వైద్య సేవలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందన్నారు. ఇలాంటి వాటిని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.నల్లప్ప, సిఐటియు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్, వి.రామిరెడ్డి, వెంకటనారాయణ, ఐద్వా చంద్రిక, అశ్విని, జెవివి లక్ష్మి, శశికళ, తిరుపాల్, రామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఎంవి.భాస్కర్, బాబాద్దీన్, రైతు సంఘం శివారెడ్డి, బాల రంగయ్య, బిహెచ్.రాయుడు, యుటిఎఫ్ లింగమయ్య, రమణయ్య, విరూపాక్షి, నిరుద్యోగుల రామన్న, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు నాయకుల వినతి

ప్రజాశక్తి-రాయదుర్గం

పురపాలక సంఘం పరిధిలో పని చేస్తున్న ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం పట్టణంలోని కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డిని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య, ఇంజినీరింగ్ విభాగాల్లో పని చేస్తూ మరణించిన కార్మికుల కుటుంబంలో ఒక్కరికి తక్షణమే ఉద్యోగం ఇవ్వాలని, జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, కార్మికులపై పనిభారాన్ని తగ్గించాలని, ప్రభుత్వ పథకాలకు వర్తింపజేయాలని, అవుట్ సోర్సింగ్ కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బులు, పాదరక్షలు, యునిఫామ్‌లు ఇవ్వాలని కోరారు. అలాగే ఇంజినీరింగ్ కార్మికులకు కరువు భత్యం, ప్రయాణాల అలవెన్స్ ఇవ్వాలని, కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలను ఏప్రిల్ 7వతేదీలోపు పరిష్కరించకపోతే విధులు బహిష్కరించి నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు తిప్పేస్వామి, కార్యదర్శి మల్లేష్, కోశాధికారి రాము, ఇంజినీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర, తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌తో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

మాతా, శిశు మరణాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

డిఎంహెచ్ఒ ఇబి.దేవి

ప్రజాశక్తి-అనంతపురం

మాతాశిశు మరణాలను తగ్గించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఇబి దేవి సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో ఫిబ్రవరి మాసంలో జిల్లాలో జరిగిన మాతా, శిశు మరణాలు, అందుకు కారణాలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతాశిశు మరణాలు జరిగినప్పుడు కారణాలు తెలుసుకుని, మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపోతే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఐసిడిఎస్ ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి యుగంధర్, పార్వతి, శంకర్‌నారాయణ, ఎంపిహెచ్ఒ లక్ష్మన్న, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ ఇబి.దేవి

ఉద్యోగ భద్రత కోసం మీటర్ రీడర్ల నిరసన

ప్రజాశక్తి-గుత్తి

ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి విద్యుత్ మీటర్ రీడర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రంగస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎపి ఎస్‌పిడిసిఎల్ డివిజనల్ కార్యాలయం వద్ద ఎపి విద్యుత్ మీటర్ రీడర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము 20 ఏళ్లుగా మీటర్ రీడర్లుగా విధులు నిర్వహిస్తున్నామని ప్రస్తుతం రీఛార్జి మీటర్లు వస్తున్న తరుణంలో తమ ఉపాధి అవకాశం కోల్పోకుండా సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలన్నారు. మీటర్ రీడర్లకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఎస్క్రో అకౌంటు ద్వారా జీతాలను చెల్లించాలన్నారు. అనంతరం ఎపిఎస్‌పి డివిజనల్ జెఇఒ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి విద్యుత్ మీటర్ రీడర్ల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్లు

ఈ-పంట నమోదు తప్పనిసరి

జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ

ప్రజాశక్తి-ఉరవకొండ

పశుగ్రాస జొన్న పండించే రైతులు కచ్చితంగా ఈ-పంట నమోదు చేసుకుని ప్రభుత్వ ప్రయోజనాల పొందాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ సూచించారు. మంగళవారం విడపనకల్లు మండల పరిధిలోని హావలిగి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశుగ్రాస విత్తన జొన్న పండించే రైతులు ఈ-పంట నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ రాయితీలు పొందే అవకాశం ఉందన్నారు. రాబోవు సీజన్ లో కంపెనీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులు పండించే పశు గ్రాసం విత్తన జొన్నను కొనుగోలు చేసేలా ఏర్పాటు చేస్తామన్నారు. పశుగ్రాసం విత్తన జొన్నకు ఎంఎస్‌పి వర్తింపజేసేలా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఎపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ విడపనకల్ మండలంలో 7,500 మంది రైతులు చేసుకున్నారన్నారు. మిగిలిన రైతులందరికీ త్వరితగతిన రిజిస్ట్రేషన్ పూర్తి చేయలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ రాఘవేంద్ర, రైతు సేవా కేంద్ర సిబ్బంది, హావలిగి, పాల్తూరు గ్రామపెద్దలు గౌరీష్, బసవన్నగౌడ్, రమేష్, వన్నూర్‌స్వామి, గణేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్న ఉమామహేశ్వరమ్మ

నేటి నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరాలు

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

అనంతపురం రూరల్ మండలంలోని గ్రామాల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపిడిఒ దివాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి మార్చి 22 వరకూ ఉప్పరపల్లి, అనంతపురం గ్రామీణ పంచాయతీల్లో ఆధార్ నమోదు, సవరణలు చేయనున్నట్లు తెలిపారు. 25న రుద్రంపేట-1, కక్కలపల్లి కాలనీ-1, రాచానపల్లి, 26న రుద్రంపేట-2, కక్కలపల్లి కాలనీ-2, రాచనపల్లి, 27న రుద్రంపేట-3, కురుగుంట, కాటిగానికాలువ, ఎన్ఎన్ కుంట, 28న రుద్రంపేట-4, కామారుపల్లి, ఎన్ఎన్ కుంట, ఆలమూరులో ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
I.A. No:141/2023 in O.S. No:510/2016
Between:
Nallani Parvathamma ...Petitioner/Plaintiff
And
G.P.Sreeramulu died by L.Rs and others ...Respondants/Defendants
Notice to Respondant/Defendant No:4
R4: G.Sandhya D/o Late G.P.Sreeramulu R/of D.No:1-1302, Peeran Saheb Manzil Apartment, Narasa Reddy Road, Rudrampet, Ananthapuramu Rural & Mandal
పై నెంబరు కేసులో 4వ Respondant/Defendant అయిన మీ హాజరు నిమిత్తము 03-04-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బండారు విశ్వనాథ్,అడ్వకేట్,
రాంనగర్, అనంతపురం, సెల్:9441012298.

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE: ANANTHAPURAMU
I.A. No:1578/2024 in O.S. No:28/1997
Between:
Kurra Venkatalakshmi died by L.Rs
K.R.Eswari and others ...Petitioners/Plaintiffs
And
R.Thimmarajulu died by L.Rs and others ...Respondants/Defendants
Notice to Respondant No:3,5,6,7,8,10, 11, 12,13 &14
R3:R.Lakshmidevi W/o Late R.Thimmarajulu
R5: R.Vijaya D/o Late R. Thimmarajulu
R6: R.Malathi D/o Late R.Thimmarajulu
All are R/at D No. 8-2030 Hindupur Road, Near Goden Bell School, Kalyandurg Town, Ananthapuramu Dist.
R7: R.Gangamma W/o Late R.Sreeramulu
R8: R.Thimmarajulu S/o Late R.Sreeramulu
R10:R.Ravi S/o Late R. Sreeramulu
R11: R.Nagesh Yadav S/o Late R.Sreeramulu
R12: R.Bhagva D/o Late R.Sreeramulu .
R13: R.Jaya D/o Late R.Sreeramulu
R14: R.Uma D/o Late R. Sreeramulu age All are R/at D No. 8-2038 Vadde Colony, Hindupur Road, Near Goden Bell School, Kalyandurg Town, Ananthapuamu Dist.
పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తము 28-03-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బండారు విశ్వనాథ్,అడ్వకేట్,
రాంనగర్, అనంతపురం, సెల్:9441012298.

IN THE COURT OF THE Ist ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:521/2022
Between:
State Bank of India RASMECC, Ananthapuramu. ...Plaintiff
And
M/s Swadh Dairy Products Ananthapuramu and others ...Defendants
Notice to Defendant No:1
D1: M/s Swadh Dairy Products, Ananthapuramu by its Managing Partner Plot No:1 &2 Main Road, Ramnagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 14-05-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎ.సురేష్ కుమార్,అడ్వకేట్,
అనంతపురం, సెల్:9440204098.

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE: ANANTHAPURAMU
E.P. No:711/2024 in A.C. No:SSP/SF/117/2018
Between:
M/s Sundaram Finance Ltd, Chennai, Rep by its Authorized Signatory R.K.Balaji Kumar Sr. Branch Manager, Ananthapuramu ...D.Hr.
And
K.Nagabhushana and others ...J.Drs.
Jdr 1&3 కి order 21 Rule 43 CPC Notice
J.Dr No:1
Mr. K. Nagabhushana S/o Not Know, R/at D.No.371, Budagavi, Uravakonda. Anantapuramu District
J.Dr No:3
P. Ramanjineyulu S/o Not Know, R/at D.No.2/78, Budagavi, Uravakonda, Anantapuramu District
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టు కొనుటకు గాను మీపై దాఖలు చేసిన E.P.లో 1 మరియు 3వ J.Drకు అయిన మీరు 03-04-2025వ తేదిన హాజరు అగుటకు గాను వాయిదా ఉన్నది.పై దినం ఉదయం 10:30 గం॥ లకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గాని లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
R.Rama Kumar, K.V.Ramana Reddy
Advocates, Ananthapuram.
Cell:9581002300.

IN THE COURT OF THE Ist ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:191/2023
Between:
UCO Bank, Rep by its Branch Manager Raju Road,Ananthapuramu. ...Plaintiff
And
Veluru Murali Chowdary and another ...Defendants
Notice to Defendant No:1 & 2
D1: Veluru Murali Chowdary S/o Veluru Kristappa,
D2: Veluru Kristappa
Both are R/at D.No:4-1239, Sri Ganesh Nagar, Kalyanadurgam Road, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 08-05-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
T.Rajaram, Advocate,
Ananthapuram. Cell:9440286323.

IN THE COURT OF THE Ist ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:299/2023
Between:
State Bank of India PBB, Ananthapuramu. ...Plaintiff
And
K.Muneendra and another ...Defendants
Notice to Defendant No:2
D2: S.Viswateja S/o Somanna, R/of D.No:13-241, Anantha Sagar Colony, Bukkarayasamudram Village & Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 08-05-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎ.సురేష్ కుమార్,అడ్వకేట్,
అనంతపురం, సెల్:9440204098.

నాటుసారాను పూర్తిగా నిర్మూలిద్దాం

ప్రజాశక్తి-ఆత్మకూరు

ప్రజలు నాటుసారాకు దూరంగా ఉండాలని ఎక్సైజ్, ప్రోహిబిషన్ జిల్లా అధికారులు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పంపనూరు తండాలో నాటుసారా నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా నవోదయ 2.0 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటుసారా తయారు చేయడం, విక్రయించడం, వినియోగించడం నేరమన్నారు. నాటుసారాను పూర్తిగా నిషేధించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం నమోదయ 2.0 కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. అనంతరం కళాజాత బృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. తర్వాత గ్రామతస్తులో 'నవోదయం ప్రతిజ్ఞ' చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి రామమోహన్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేవతి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మంగు శ్రీరామ్, ఎంపిడిఓ లక్ష్మీనరసింహం, డిప్యూటీ తహశీల్దార్ బాలమ్మ, ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ, ఇఎస్‌టిఎఫ్ సిఐ జయనాథరెడ్డి, ఎస్ఐలు జయనరసింహ, జాకీర్‌హుస్సేన్, సర్పంచు ఎర్రిస్వామి, పంచాయతీ సెక్రటరీ మహబూబ్‌బాషా, శ్రీకాంత్ (అటవీబీట్ అధికారి), గ్రామస్థులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారులు

ప్రభుత్వ సర్వేలపై నిర్లక్ష్యం వద్దు : ఆర్‌డిఓ

ప్రజాశక్తి-పుట్లూరు

ప్రభుత్వం చేపట్టిన సర్వేలను వందశాతం పూర్తి చేయాలని ఆర్‌డిఓ కేశవనాయుడు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్‌డిఓ మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో ప్రభుత్వం చెప్పిన విధంగా సర్వేలను పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. వీటిలో ఎవరికీ మినహాయింపు లేదన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అలివేలమ్మ, తహశీల్దార్ శేషారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి పనులు పరిశీలన

మండలంలోని ఎ.కొండాపురం గ్రామంలో చేపట్టిన జాతీయ రహదారి 544-డి పనులను రెవెన్యూ డివిజన్ అధికారి కేశవనాయుడు మంగళవారం పరిశీలించారు. ఇందులో భాగంగా రైతులకు తగు సూచనలు అందజేశారు. రోడ్డు పనులను ఎవరేకాని నిలపరాదని ఆదేశించారు. ఎవరికైనా ఏమైనా సందేహాలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ శేషారెడ్డి, జాతీయ రహదారి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భూ బాధితులతో మాట్లాడుతున్న ఆర్‌డిఓ కేశవనాయుడు

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: GOOTY
O.S. No:86/2016
Between:
M.Narayana Swamy & others ...Plaintiffs
And
M.Lakshmidevi & others ...Defendants
Notice to Defendant No:15
To,
K.Ramanjinamma {D-15}
W/o Konakanti Nagesh, Cultivation, R/o Burnakunta Village, Peddavaduguru Mandalam, Anantapuramu District.
Take notice that the above Suit O.S. No. 86/2016 stands posted to 10-04-2025 for your appearance, Henc your requested to attend either in person or through your Advocate on the above said date i.e. 10-04-2025 at 10-30 A.M. before the Senior Civil Judge Gooty, failing which matter will be decided set exparte.
D.NOOR MAHAMMAD, G. SREEKANTH REDDY,
ADVOCATES FOR THE PLAINTIFFS
Cell No. 8919437386.

IN THE COURT OF THE VIth ADDL.DISTRICT JUDGE: GOOTY
I.A. No:417/2024 in A.S. No:6/2024
Between:
Purre Kittanna @ Krishna ...Petitioner/Appellant
V/S
1.Sura Jayamma
2.Sura Siva Bala Nagendra ...Respondants 1 &2
Notice to Respondant No:2
To,
Sura Siva Bala Nagendra S/o Late Narasaiah Satty, R/o Nagasamudram Village of Guntakal Mandalam, Ananthapuramu Dist.
పై నెంబరు గల దావాలో పిటిషనర్/అప్పీలేంటు మీపై **O.S. No:45/2017** నెంబరు గల డిక్రీ మీద అప్పీలు దాఖలు చేసినాడు. సదరు అప్పీలులో **I.A. No:417/2024** నెంబరు గల పిటీషన్ దాఖలు చేసి వున్నాడు.పై కోర్టు వారు నీ హాజరు నిమిత్తం 04-04-2025 వ తేదిన వాయిదా వేసివున్నారు. నీవు సదరు వాయిదా రోజున ఉదయం 10:30 గం॥లకు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను.అట్లు హాజరు కాని యెడల నీ పరోక్షమున కోర్టువారు తీర్మానం చేయబడునని తెలుసుకోవలసినది.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:04-04-2025
S.M.SURENDRA KUMAR,
ADVOCATE FOR APPELLANT
ANANTHAPURAMU.

IN THE COURT OF THE VIth ADDL.DISTRICT JUDGE: GOOTY
A.S. No:6/2024
Between:
Purre Kittanna @ Krishna ...Appellant
V/S
1.Sura Jayamma
2.Sura Siva Bala Nagendra ...Respondants 1 &2
Notice to Respondant No: 2
To,
Sura Siva Bala Nagendra S/o Late Narasaiah Satty, R/o Nagasamudram Village of Guntakal Mandalam, Ananthapuramu Dist.
పై నెంబరు గల దావాలో అప్పీలేంటు మీపై **O.S. No:45/2017** నెంబరు గల డిక్రీ మీద అప్పీలు దాఖలు చేసినాడు. సదరు అప్పీలు పై కోర్టు వారు నీ హాజరు నిమిత్తం 04-04-2025 వ తేదిన వాయిదా వేసివున్నారు. నీవు సదరు వాయిదా రోజున ఉదయం 10:30 గం॥లకు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను.అట్లు హాజరు కాని యెడల నీ పరోక్షమున కోర్టువారు తీర్మానం చేయబడునని తెలుసుకోవలసినది.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:04-04-2025
S.M.SURENDRA KUMAR,
ADVOCATE FOR APPELLANT
ANANTHAPURAMU.

In the court of the MACT Prl.. District Judge, Ananthapuramu
M.V.O.P. No: 243/2024
Between:
Puchakayala Bhupathi Chowdary ...Petitioner
And
Thalari Nagaraju and Others ...Respondants
Notice to Respondant No: 3
R3:Mirapalli Latha, W/o Mirapalli Sreenivasulu, Resident of D.No.1/13, O.C Colony, Chinthalampalli Village, Nagasamudram Mandal, Ananthapuramu District.
Where as the petitioner has filed a claim petition against you and the same is posted to 26-03-2025 for your appearance. you are hereby directed to appear before the hon'ble court either in person or through an advocate duly instructed on 26-03-2025 at 10:30 A.M. failing which the matter will be heard and decided exparte.
(By order of the court)
C.Nagaraju, S.Pranadeep, Advocates,
Ananthapuramu, Cell: 9000179457

చెత్త నుంచి సంపద తయారీపై శిక్షణ

పుట్లూరు : చెత్త నుంచి సంపద తయారీపై మంగళవారం మండల కేంద్రంలోని చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద ఐదు మండలాలకు చెందిన చెందిన ఎంపిడిఒలు, విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రీసోర్స్‌పర్సన్లు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఇంటి నుంచి ప్రజలు చెత్తను మూడు రకాలుగా విభజించి 'బిన్ బాగ్ సిస్టం' చెత్తను తీసుకొచ్చేలా అలవాటు చేయాలన్నారు. తర్వాత వర్మీ కంపోస్టు తయారీ విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు, యల్లనూరు, తాడిపత్రి, పెద్దపప్పూరు, యాడికి మండలాల ఎంపిడిఒలు, విస్తరణాధికారులు, పుట్లూరు పంచాయతీ కార్యదర్శి పసుపుల సంధ్య, పుట్లూరు సర్పంచు ఓబులేసు, గ్రామపెద్దలు భూమిరెడ్డి లక్ష్మీదేవి, భూమిరెడ్డి రామానుజన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

గుత్తి : వేసవికాలంలో మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా, డిఇ హేమచంద్ర సూచించారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ పాత భవనంలో ఉన్న తాగునీటి సంపును పరిశీలించారు. అలాగే వివిధ వార్డుల్లో ఉన్న స్పాట్ డెలివరీ ట్యాంకులు, తాగునీటి సరఫరా ట్యాంకులు, పైపులైన్లు పైపు లీకేజీ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటి సమస్య రాకుండా అమెనిటీ కార్యదర్శులు, తాగునీటి సరఫరా కార్మికులు తరచూ వార్డులను సందర్శించాలన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు కార్యాలయం దృష్టికి తేవాలన్నారు.

వైసిపి మైనార్టీ కార్యదర్శి మైనుద్దీన్‌కు సన్మానం

గుత్తి : వైసిపి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా గుత్తికి చెందిన దండియా ఖాజామైనుద్దీన్ ఎన్నికయ్యారు. గతంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు, ప్రస్తుతం మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా ఉన్న ఖాజా మైనుద్దీన్‌ను వైసిపి అధిష్టానం మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకుంది. దీంతో మంగళవారం వైసిపి నాయకులు ఆయన నివాసానికి వెళ్లి శాలువాలు, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎన్నుకున్న తమ అధినేత, మాజీ సీఎం జగన్, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి సి.మల్లయ్యయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గురుప్రసాద్ యాదవ్, కౌన్సిలర్లు వి.వరదరాజులు, ఎన్.ఫారూఖ్, కెవి.రమణ, వాల్మీకి శివ, సర్పంచి చిదంబరి, నాయకులు జీపు రమణ, ఎం.రంగస్వామి, జక్కలచెరువు రాజన్న, నరసింహులు, నారాయణస్వామి, మల్లికార్జున, కెఎం రంగనాయకులు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై పునరాలోచించాలి

మాల సంక్షేమ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంగాధర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం పునరాలోచించాలని ఎపి మాల సంక్షేమ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోట్ల గంగాధర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దళితర రత్న మాల ఓబులేసు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వర్గీకరణ చేయొద్దని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పత్రికల ద్వారా సమాచారం వస్తోందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ ఎ, బి, సిలుగా విభజించనన్నట్లు సూచన ప్రాయంగా చెబుతోందన్నారు. 2025 జనాభా లెక్కల ఆధారంగా కుల గణన చేసి ఎస్సీ జనాభాను అధికారికంగా ప్రకటించి, రాజ్యాంగబద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేయాలన్నారు. కావున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దళిత ఎమ్మెల్యేలు పునరాలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడు సుగమంచి శ్రీనివాసులు, సాకే గోవర్ధన్, బి.సురేంద్ర, పి.అనిల్ కుమార్, ఈ.రమేష్ పాల్గొన్నారు.

హెచ్‌పి గ్యాస్ ప్లాంట్ డ్రైవర్ మృతికి నివాళి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

హెచ్‌పి గ్యాస్ ప్లాంట్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్న కదిరయ్య మృతికి సిఐటియు ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. మంగళవారం హెచ్‌పి గ్యాస్ ప్లాంట్ వద్ద సిఐటియు స్టాండ్ వద్ద డ్రైవర్ కదియ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు టి.రామాంజినేయులు మాట్లాడుతూ డ్రైవర్ కదిరయ్య విధి నిర్వహణలో కడప జిల్లా ఎర్రగుంట్ల వద్ద ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. అతనికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని తెలిపారు. వారి కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్లాంట్ యాజమాన్యానికి డిమాండ్ చేశారు. నిత్యం వారి ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని డ్రైవర్లుగా పని చేస్తున్నారని, వీరికి ప్రమాద బీమా సౌకర్యం, బీమా, పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించాలన్నారు. కదిరయ్య కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం చెల్లించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చంద్ర, హెచ్‌పి గ్యాస్ ప్లాంట్ కార్మికులు భార్గవ్, రాఘవరెడ్డి, సురేష్, హరి, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

కళ్యాణదుర్గం రూరల్ : పట్టణంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో మంగళవారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జయరామరెడ్డి వినియోగదారుల హక్కులు, రక్షణను వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శేషయ్య, క్విజ్ కోఆర్డినేటర్ కుమారి మౌనిక, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ కె.శ్రీధర్, జోష్ణ, కామర్స్ అధ్యాపకులు రాధాకృష్ణ, గురుమోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు మహాశక్తిగా ఎదగాలి

పెద్దవడుగూరు : మహిళలు ఒక శక్తిగా ఎదిగి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆర్‌డిఒ సిఒ లాలుస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆర్డీటీ సంఘ సభ్యులు ఎస్సీ కాలనీలో ఉన్న ఆర్డీటి పాఠశాలలో ఫాదర్‌ఫెర్రర్ విగ్రహానికి పూలమాల నివాళు లర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

కంటి అద్దాలు పంపిణీ

నార్పల : మాజీ జడ్పిటిసి ఆకుల జయసింహ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం కంటి అద్దాలు పంపిణీ చేశారు. దాదాపు 30 శస్త్ర చికిత్స చేసుకున్న బాధితులకు జయసింహ సతీమణి, మాజీ సర్పంచు నాగలలిత అద్దాలు అందజేశారు.

శ్వేతకు పిహెచ్‌డి ప్రదానం

అనంతపురం : కడప జిల్లా దువ్వూరు మండలానికి చెందిన కోకటం శ్వేత శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ శాఖలో దౌలతాబాద్ మురళీధర్‌రావు పర్యవేక్షణలో 'ఇన్ఫ్లుయెన్స్ ఆఫ్ పెస్టిసైడ్స్ ఆన్ మైక్రో ఆర్గానిజమ్స్ అండ్ దేర్ ఎంజాయ్ ఆక్టివిటీస్ ఆన్ ప్యాడి' అనే అంశంపై చేసిన పరిశోధనకు మంగళవారం పిహెచ్‌డి పట్టాను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు చెన్నప్ప, ఈశ్వరమ్మ, అక్క జోష్ణ, చెల్లెలు జాయ్ సమంత, బంధుమిత్రులు, పరిశోధక మిత్రులు తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర, తదితరులు శ్వేతకు శుభాకాంక్షలు తెలిపారు.

సజావుగా ముగిసిన ఇంటర్వ్యూలు

అనంతపురం : జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్ నర్సుల కౌన్సిలింగ్ సజావుగా ముగిసింది. ఉమ్మడి అనంతపురం జిల్లావ్యాప్తంగా 210 మందికి పూర్తిస్థాయిలో హాజరయ్యారు. కౌన్సిలింగ్‌లో డిపిఓ నాగరాజుచౌదరి, జిల్లా వైద్యాధికారి దేవి పాల్గొని నర్సలకు నియామక పత్రాలు ఒందించారు. కాగా జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో మహిళా నర్సులతో కిటకిటలాడింది. పలువురు బాలింతల సైతం ఆర్డర్ల కోసం రాత్రి వరకూ వేచి చూసి తీసుకెళ్లారు. ఆర్డర్లు ఇచ్చేందుకు జిల్లా వైద్యాధికారి కార్యాలయ సిబ్బంది సమిష్టిగా కృషి చేసినట్లు చెప్పారు.

ప్రశ్నపత్రాల గల్లంతుపై విచారణ చేపట్టాలి : సిపిఎం

రాయదుర్గం : పరీక్షలు మొదలైన మొదటిరోజే రాయదుర్గంలోని ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి ప్రశ్నపత్రాలు గల్లంతు కావడంపై పలు అనుమానాలు ఉన్నాయని, వెంటనే విచారణ చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లి కార్జున మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇది పూర్తిగా విద్యాశాఖ అధికారుల వైఫల్యమే అన్నారు. ప్రశ్నపత్రాల గల్లంతుకు కారకులైన వారిని కేవలం సస్పెండ్ చేయడమే కాకుండా పూర్తిగా ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఉదయం పోగొట్టుకుపోయిన ప్రశ్నపత్రం సాయంత్రం దొరకడంపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రాలు గల్లంతు కావడంతో కష్టపడి చదివిన విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణను బాధ్యతగా నిర్వర్తించాల్సిన మండల విద్యాశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. కావున జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రశ్నపత్రాల గల్లంతుపై సమగ్రమైన విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పెద్దపప్పూరు ఎంఇఒగా రవికుమార్

పెద్దపప్పూరు : మండలం మండల విద్యాశాఖధికారిగా రవికుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఇఒ-2తోపాటు సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ బాధ్యతగా తనవంతు బాధ్యతలు నిర్వహిస్తానన్నారు.

సమాజ సేవ అభినందనీయం

యాడికి : సమాజానికి తమవంతు సేవ చేయాలన్న తలంపు అభినందనీయమని పీపుల్స్ హ్యూమన్ రైట్స్ జిల్లా సెక్రటరీ గుండా నారాయణస్వామి అన్నారు. ప్రపంచ సామాజిక సేవా దినోత్సవ సందర్భంగా యాడికి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, జెవివి జిల్లా కార్యదర్శి సామాజికవేత్త సేవకుడు జూటూరు అబ్దుల్‌రజాక్‌ను పీపుల్స్ హ్యూమన్ రైట్స్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఖాదీమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీపుల్ సీమన్ రైట్స్ జాయింట్ సెక్రటరీ కుండా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మార్కె మురళి, సెక్రటరీ చింతా తిరుమలేష్, జాయింట్ సెక్రటరీ మూలింటి శివప్రసాద్, లింగం చంద్రశేఖర్, గుండా ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉపకారాగారం తనిఖీ

గుత్తి : పట్టణంలోని ప్రత్యేక ఉపకారాగారాన్ని న్యాయ సేవాసమితి జిల్లా కార్యదర్శి జి.శివప్రసాద్ యాదవ్ మంగళవారం తనిఖీ చేశారు. జైలులో ఉన్న రికార్డులతోపాటు వంటగది, నిత్యవసర వస్తువుల గది, బ్యారెకులు, మరుగుదొడ్లు పరిశీలించారు. అనంతరం ఖైదీలతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. జైలు నుంచి విడుదలైన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలని ఖైదీలకు సూచించారు. జైలు ఆవరణలో కంపోస్టు యార్డులు ఏర్పాటు చేయాలని జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడుతో చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది విసి.గంగాధర్ కుమార్, కోర్టు టైపిస్ట్ ఎస్.సాదిక్ వలి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేపై గ్రామసభలు

పుట్లూరు : కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని గరుగు చింతలపల్లి, కందికాపుల గ్రామాల్లో మంగళవారం సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శేషారెడ్డి రీసర్వేపై ప్రజలకు అవగాహన కల్పించారు. రీసర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఏమైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శాంతి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరిపై దాడి అమానుషం

ఆత్మకూరు : కళ్యాణదుర్గం పట్టణంలో ప్రజాశక్తి విలేకరి రాఘవేంద్రపై దాడి చేసిన కాంట్రాక్టర్‌ను కఠినంగా శిక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్టలో వ్యవసాయ పొలంలో కరెంటు ట్రాన్స్‌ఫార్మర్ తీసుకెళ్లడానికి వెళ్లిన కాంట్రాక్టర్ సాబ్జాన్‌పై అప్పటి రైతు పోలీసులు పిర్యాదు చేశాడన్నారు. ఈ ఘటనపై విలేకరి రాఘవేంద్ర తోటి మీడియా మిత్రులకు ఫొటోలు, వీడియోలు పంపించాడని దాడి చేయడం బాధాకరమన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఓ రైతు ఆవేదనను న్యూస్ కవరేజ్ చేసిన రాఘవేంద్రపై దాడి చేయడం చూస్తే దొంగల దాడిలా ఉందన్నారు. రాఘవేంద్రపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

21న వేలంపాటలు

నార్పల : పంచాయతీకి సంబంధించిన బస్టాండ్, వారపు సంత, మరుగుదొడ్లకు సుంకం వసూలు చేసేందుకు సర్పంచు మన్నిల సుప్రియ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈనెల 21న శుక్రవారం బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్యామల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు వారపు సంతకు రూ.లక్ష, బస్టాండుకు రూ.లక్ష, మరుగుదొడ్లకు రూ.50వేల ధరావత్తు చెల్లించాలని కోరారు. ధరావత్తుతో పాటు సాల్వెన్సీ సర్టిఫికెట్ సమర్పించాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యల్లనూరు : మండలంలోని వెన్నపూసపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బుధవారం 33/11 కెవి లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎఇ రవీంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెన్నపూసపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని దుగ్గుపల్లి, గడ్డంవారిపల్లి, వెన్నపూసపల్లి, పాతపల్లి, కోడుమూర్తి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

చెరువులో చేప పిల్లలు విడుదల

బొమ్మనహాల్ : మండలంలోని శ్రీధర్‌ఘట్ట చెరువులో మంగళవారం జాలర్ల యూనియన్ తరపున చేప పిల్లలను వదిలినట్లు చెరువు ప్రెసిడెంట్ ఉప్పర యల్లప్ప తెలిపారు. చెరువలో సుమారు 14వేల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మునివేలు, తదితరులు పాల్గొన్నారు.

నేలకొరిగిన బీర పంట

బెలుగుప్ప : బెలుగుప్ప తండాకు చెందిన విజయ్‌కుమార్ నాయక్‌కు చెందిన బీర పంట సోమవారం అర్ధరాత్రి వీచిన గాలికి కింద పడింది. వివరాల్లోకి వెళ్తే.. విజయ్‌కుమార్ ఆరుగాలం కష్టపడి బోరుబావి కింద తనకున్న ఒకటిన్నర ఎకరంలో బీర పంట సాగు చేశాడు. అయితే అర్ధరాత్రి ఉన్నట్టుండి సుడి గాలి వీయడంతో పంట మొత్తం నేలకొరిగింది. దీంతో రూ.1.50లక్షలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వరం ఆదుకోవాలని కోరారు.

'ఐఆర్ 4.0 ఫౌండేషన్ కోర్సు'పై వర్క్‌షాప్

శింగనమల : బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రోటరీపురం వద్ద ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులకు 'ఐఆర్ 4.0 ఫౌండేషన్ కోర్సు'పై రెండు రోజులపాటు నిర్వహించనున్న వర్క్‌షాప్ మంగళవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి రీసోర్స్‌పర్సన్‌గా సోమయా చౌదరి వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రెసిడెంట్ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉద్యోగాలు సాధించాలంటే కొత్తకొత్త టెక్నాలజీస్‌పై అవగాహన ఉండాలన్నారు. కావున ఇలాంటి ప్రోగ్రామింగ్ ల్యాంగ్వాజెస్‌పైన పట్టు కలిగి ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, కళాశాల ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ భార్గవరెడ్డి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వీరప్రకాష్, విభాగాధిపతి చిత్రలింగప్ప, ఐఐఐ సెల్ ముఖ్య కోఆర్డినేటర్ హేమంత్‌కుమార్, కళాశాల అధ్యాపకులు వి.కామాక్షమ్మ, లోకేశ్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

రోగాలపై అప్రమత్తత అవసరం

గుత్తి : రోగాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి ఓబులు, బేతాపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని బాచుపల్లి గ్రామాన్ని సందర్శించి పరసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అనారోగ్యానికి గురైతే ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి.ప్రభాకర్, ఇఒఆర్‌డి శివాజీరెడ్డి, సర్పంచి కె.రమేష్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి సాదిక్‌వలి, మలేరియా సబ్ యూనిట్ అధికారి రామచంద్రనాయక్, సూపర్‌వైజర్ రాఘవరెడ్డి, ఆరోగ్య సిబ్బంది రామకృష్ణ, ఆంజనేయులు, శివప్రసాద్, కళావతి, సునీత, లక్ష్మీప్రసన్న, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

నార్పల : బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నార్పల ప్రాథమిక వైద్యశాల వైద్యులు ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరి బా గాంధీబాలికల ఉన్నత పాఠశాలలో ఆరోగ్య విద్యా బోధకురాలు పర్వీన్ అధ్యక్షతన బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా బోధకురాలు మాట్లాడుతూ సరైన వయస్సు వచ్చిన తర్వాతనే వివాహం చేయాలన్నారు. అంతేగాకుండా ఆడ, మగ పిల్లలు సమానమేనన్నారు. బాల్య వివాహం చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. లింగని ర్ధారణ పరీక్షలు కూడా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిర్మల, సిహెచ్ఒ బాలాజీరావు, పిహెచ్ఎన్ సరోజ, ఎంఎల్‌హెచ్‌పి సాయిసుధ, సూపర్‌వైజర్ ఆక్కులప్ప, ఎఎన్ఎం ప్రమీలాబాయి, ఆశా కార్యకర్తలు శివమ్మ, సుజాత పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బసవేశ్వర విగ్రహం చోరీ

పెద్దవడుగూరు : మండలంలోని విరుపాపురంలో పురాతన బసవేశ్వర విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు మంగళవారం ఎత్తుకెళ్లారు. పెద్దవంక పరీవాహక ప్రాంతంలో అప్పట్లో ఆర్డీటీ ఆధ్వర్యంలో చెక్‌డ్యాం నిర్మించి శివగంగగా నామకరణం చేశారు. ఈనేపథ్యంలో బసవేశ్వర విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఆంజనేయులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కుక్క దాడిలో విద్యార్థికి గాయాలు

గుత్తి : మండలంలోని బేతాపల్లి గ్రామంలో కుక్క దాడి చేయడంతో ఓ విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామానికి చెందిన శ్రీనివాసులు కుమారుడు మహేష్ పదోతరగతి చదువుతున్నాడు. అయితే మంగళవారం పబ్లిక్ పరీక్ష లేకపోవడంతో తన స్నేహితుడి ఇంటికి వెళ్తుండగా కుక్క ఒక్కసారిగా మహేష్‌పై దాడి చేసింది. మహేష్ పొత్తి కడుపుపై కుక్క దాడి చేయడంతో వెంటనే గ్రామంలోని పీహెచ్సీకి తీసుకెళ్లారు. అక్కడ వైద్య,ఆరోగ్య సిబ్బందిపట్టించుకోకుండా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని బాధితుడు వాపోయాడు. తమ వద్ద కుక్కకాటు ఇంజక్షన్లు తక్కువ మోతాదువి ఉన్నాయని పీహెచ్సీ సిబ్బంది గుత్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిందిగా సూచించారు. దీంతో బాలుడి తండ్రి శ్రీనివాసులువెంటనే గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చి చికిత్స చేయించారు.గ్రామంలో కుక్కల బెడద అధికంగా ఉందని అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితుడు మహేష్ తండ్రి శ్రీనివాసులు కోరాడు.

టిడిపి మద్దతుదారుల మధ్య మట్టి రగడ

యల్లనూరు : మండలంలో టిడిపి మద్దతుదారుల మధ్య మట్టి రగడ చోటు చేసుకుంది. దీనిపై పోలీసులు జోక్యం చేసుకుని ఇద్దరినీ బైండోవర్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మండల పరిధిలోని బొప్పేపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఓబులేసు స్వామి కోనకొండలో మట్టిని టిడిపి మద్దతుదారులు నరేష్, నాగరాజులు ఇటాచ్, జెసిబి సాయంతో తరలించేవారు. టిప్పర్‌కు రూ.7 వేల నుంచి రూ.8000 వరకు అమ్మారు. ఇలా ప్రతి రోజూ 10 టిప్పర్‌లు, 10 ట్రాక్టర్ల మట్టిని తరలించినట్లు తెలుస్తోంది. ఇటీవల నాగరాజు మరికొందరితో కలిసి మట్టిని తరలించేందుకు యత్నించారు. ఈ విషయంలో నరేష్ అడ్డుచెప్పాడు. దీంతో నాగరాజు, నరేష్ మధ్య మంగళవారం ఘర్షణ చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న సిఐ సత్యబాబు ఇద్దరిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ రాజ ముందు హాజరు పరచి బైండోవర్ చేశారు.